క్లుప్తంగా

బాలల హక్కులు, పథకాలపై అవగాహన



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): బాలల హక్కులు, వారికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై స్థానిక తంగెళ్లమూడి జీఎంజీ పాఠశాలలో 9, 10 తరగతుల విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైల్డ్‌హెల్ప్‌లైన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వైవీ రాజు మాట్లాడుతూ ఎవరైనా బాలలు ఆపదలో ఉంటే వెంటనే బాలల సహాయవాణి 1098కి సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సోషల్ వర్కర్ సీహెచ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నేరాల నిరోధానికి చర్యలు



వ్యాపారులతో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ రాజశేఖర్

ఏలూరు టౌన్: ఏలూరు నగరంలో నేరాలను నిరోధించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టామని డీఎస్పీ ఈ.శ్రీనివాసులు చెప్పారు. ఏలూరు వన్‌టౌన్‌లోని బులియన్ మర్చంట్స్ వ్యాపారులు, వర్తక సంఘం యజమానులతో శ్రీ సీతారామ భర్తియా కల్యాణ మండపంలో గురువారం రాత్రి ఆయన సీఐ ఎన్.రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఏలూరులోని బులియన్ షాపుల వద్ద విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. చోరీలను అరికట్టేందుకు లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ వినియోగించుకోవాలని సూచించారు. బంగారం నాణ్యత, వస్తువుల తయారీలో వినియోగించే యాసిడ్ విషయంలో జాగ్రత్తలు పాటించాలని, అనుమానితులు, ఇతరులకు యాసిడ్ విక్రయించటం నేరమని హెచ్చరించారు. ఇతరుల నుంచి బంగారు వస్తువులు కొనుగోలు చేసే సమయంలో వారి వివరాలు సేకరించాలన్నారు. నేరాలను నిరోధించేందుకు సహకరించాలని డీఎస్పీ కోరారు. సమావేశంలో ఎస్సైలు ఎస్.రామకృష్ణ, మదీనా బాషా, లక్ష్మణబాబు, సిబ్బంది ఉన్నారు.

22న హేలాపురిలో జాబ్ మేళా

ఏలూరు (టూటౌన్): ఈ నెల 22న హేలాపురి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల వైస్ ప్రెసిడెంట్, అరసవల్లి అరవింద్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అరసవిల్లి ఆనంద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ హేలాపురి కళాశాల ఆవరణలో ఈ జాబ్ మేళా నిర్వహిస్తామని పేర్కొన్నారు. విప్రో, హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్, కాప్స్ స్టోన్ ఫెసిలిటీస్ మేనేజ్మెంట్ లిమిటెడ్,ఆదాన్ సొల్యూషన్, ఫ్లోటెక్, కేపవై ఫైనాన్షియల్ సొల్యూషన్స్, టీంగోల్, సెక్యూర్ స్మార్ట్ సొల్యూషన్స్, ఏఎంఎస్‌వైఎస్, టెక్ మహీంద్రా, టాలెంట్ ప్రో ఫౌండేషన్, టెలిపెర్ఫార్మెన్స్, ఐఎస్ఎస్‌వోవీ యువర్ పీపుల్ పార్టనర్స్ వంటి పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులు రానున్నట్టు తెలిపారు. ఈ మేళాలో మూడు వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నట్టు చెప్పారు. ఏలూరు, పరిసర ప్రాంత యువతకు కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్లు 99899 14587, 94592 56666లో సంప్రదించాలని పేర్కొన్నారు.

నేడు ఎస్‌కేఎం జిల్లా సదస్సు

ఏలూరు (టూటౌన్): రైతాంగ సమస్యలపై సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కేఎం) జిల్లా సదస్సు ఈ నెల 21న ఏలూరు కొత్త బస్టాండ్ సమీపంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించనున్నట్టు నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు నాయకులు కె.శ్రీనివాస్, ధర్మల సురేష్, బండి వెంకటేశ్వరరావు, రాజనాల రామ్మోహనరావు, పి.శ్రీనివాస్, ఎస్‌కే గౌస్, ఎస్‌కే బాషా గురువారం ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా సంఘాల ప్రతినిధులు, రైతులు, కార్మికులు సదస్సులో పాల్గొనాలని కోరారు.

పేదల సంక్షేమం సీఎం జగన్ ధ్యేయం

ఏలూరు రూరల్: బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. గురువారం ఏలూరు మండలం శ్రీపర్రు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 99 శాతం పథకాలను అమలు చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదలకు ఇచ్చిన మాట కోసం నాలుగేళ్ల పాటు పథకాలను కొనసాగించారని కొనియాడారు. సంక్షేమంతో పాటు ప్రతి గ్రామంలో సుమారు రూ.1 కోటితో సచివాలయం, ఆర్బీకే, వైఎస్సార్ క్లినిక్ భవనాలు నిర్మించి ప్రజల ముంగిటకు పాలన తీసుకొచ్చారని వివరించారు. జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రభుత్వ సేవలు వేగవంతం చేశారని చెప్పారు. గ్రామంలో సీసీరోడ్లు, మల్టీ పర్పస్ కమ్యూనిటీహాలు నిర్మాణానికి నిధులు మంజూరుచేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

నిస్సహాయులకు అండ జగనన్న సురక్ష

- ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు
- జోరుగా జగనన్న సురక్ష శిబిరాలు



పెదపాడు: ఏపూరు గ్రామంలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు



భీమడోలు: పూళ్లలో ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న నాయకులు



నిడమర్రు: పెదనిండ్రకొలనులో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న దృశ్యం



దెందులూరు: కొవ్వలిలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్ తదితరులు

పెదపాడు: నిస్సహాయులకు అండగా జగనన్న సురక్ష కార్యక్రమం నిలుస్తోందని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు తెలిపారు. పెదపాడు మండలంలోని ఏపూరు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పద్మశ్రీ మాట్లాడుతూ గతంలో పింఛన్ కావాలంటే నేతలు చుట్టూ తిరిగే వారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హాయాంలో అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. ప్రస్తుతం అమ్మఒడి, ఆసరా, చేయూత, చేదోడు, జగనన్న విద్యా కానుక, జగనన్న వసతిదీవెన, జగనన్న విద్యా దీవెన, వాహన మిత్ర వంటి ఏ పథకమైనా అర్హులకు వెంటనే అందజేస్తున్నామన్నారు. వలంటీర్లు మన ఇంటి వద్దకే వచ్చి అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. పవన్ కళ్యాణ్ వలంటీర్ల వ్యవస్థపై అపత్య ఆరోపణలు చేస్తున్నారని, మీ వలంటీర్ల వల్ల మీకేమైనా ఇబ్బంది కలిగిందా అంటూ ప్రజలను ప్రశ్నించారు. స్థలం కావాలంటే ఎంతో ఇబ్బందులు పడేవారని ప్రస్తుతం అర్హులైన ప్రతీ ఒక్కరికీ స్థలం ఇచ్చి రుణం మంజూరు చేసారన్నారు. వలంటీర్ల సేవలను ప్రజలు ఎంతో మెచ్చుకుంటున్నారన్నారు. దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఆధ్వర్యంలో ఏపూరు2లో మొత్తం రూ.16కోట్ల 37లక్షల విలువైన పథకాలు అందించడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో అబ్బయ్యచౌదరిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ అధ్యక్షుడు అప్పన ప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, ఏపూరు గ్రామ సర్పంచ్ చోడగిరి రామకృష్ణ, ఎంపీటీసీ బెజవాడ శిరీషా, బెజవాడ సత్యన్నారాయణ, బెజవాడ శేఖర్, బెజవాడ సత్యన్నారాయణ, రెడ్డి రంగారావు, ఎంపీడీవో ఎస్ నిర్మలజ్యోతి, తహసీల్దార్ జి విజయకుమార్ రాజు ఏపీఎం దాసరి సుమలత పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధికి చిరునామాగా ప్రభుత్వం

భీమడోలు: సంక్షేమం, అభివృద్ధి చిరునామాగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడి పరిపాలన అందిస్తున్నామని భీమడోలు ఎంపీపీ కనుమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగలు అన్నారు. పూళ్ల కల్యాణ మండపంలో సచివాలయం నెం.2 వద్ద జగనన్న సురక్షా కార్యక్రమం పూళ్ల సర్పంచ్ దాయం సుజాత ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలన్న ఏకైక లక్ష్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జగన న్న సురక్షా కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. సచివాలయం పరిధిలో 727 మందికి రేషన్‌కార్డు, వివాహ ధ్రువీకరణ పత్రం, కౌలు కార్డులు, కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలను వారి చేతుల మీదుగా ఉచితంగా అందించారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యుడు గొండు కృష్ణ చైతన్య, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పులిచర్ల వెంకట కృష్ణారావు, ఆర్‌బీకే అధ్యక్షుడు కేతినీడి విశ్వేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, ఎంపీడీఓ సీహెచ్ పద్మావతిదేవి, తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ, గ్రామ కార్య నిర్వాహక అధికారి సూర్య, ఏఈ సతీష్, ఏపీఎం సురేష్, ఏపీవో కె.పద్మ, నాయకులు దాసం నాగభూషణం పాల్గొన్నారు.

నిడమర్రులో..

నిడమర్రు: సంక్షేమ పథకాల అర్హులను గుర్తించేందుకే జగనన్న సురక్ష పథకం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని జెడ్పీటీసీ సభ్యుడు కోడే కాశి అన్నారు. గురువారం పెదనిండ్రకొలనులో జగనన్న సురక్ష పథకాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు వినియోగించుకుని ప్రభుత్వ సేవలు పొందాలన్నారు. అనంతరం 80 మంది దరఖాస్తుదారులకు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో జగనన్న సురక్ష మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ, వైస్ ఎంపీపీ బండి రమణ విస్సాకు, సర్పంచ్ ముగ్గళ్ల యాకోబు, ఎంపీటీసీ చినిమిల్లి నరసింహమూర్తి, గ్రామపార్టీ అధ్యక్షుడు కోడూరి రాంబాబు, తహస్దీలారు బి.సాయిరాజు ఎంపీడీవో విజయకుమారి, ఈవోపీఆర్డీ చంద్రశేఖర్, ఉపాధి హామీ టీఏ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలకు వరం జగనన్న సురక్ష

దెందులూరు: జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వరమని దెందులూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్ అన్నారు. గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. తొలుత మండల ప్రత్యేకాధికారి ఎస్.కృపావరం మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గ్రామగ్రామాన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి లక్ష్యం, జగనన్న సురక్ష కార్యక్రమం విధానంపై సుదీర్ఘంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్ మాట్లాడుతూ దూరదృష్టితో ప్రజలు కార్యాలయానికి చుట్టూ వెళ్లకుండా అధికారులు గ్రామానికి వచ్చి సమస్యలు నమోదు చేసుకుని ధ్రువీకరణపత్రాలు అందిస్తున్నారని తెలిపారు. వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు మరింత సమన్వయం, సహకారంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మరింత మంచిపేరు తీసుకురావాలని సూచించారు. ప్రజలందరూ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సచివాలయాల మండల కన్వీనర్‌కట్టా ఏసుబాబు, వైస్‌ఎంపీపీ గొల్ల నాగరాజు, కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కొమ్మిన రాము, పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లా వీరాస్వామి ధ్రువీకరణ పత్రాలు అందచేశారు.

వలంటీర్లకు వందనం – కుటుంబంలో సభ్యుడిలా



దెందులూరు: వలంటీర్లందరికీ యాదవ సంఘం సంపూర్ణ మద్దతు తెలియచేస్తున్నాం. ప్రతి కుటుంబంలో సభ్యునివలే సేవలందిస్తూ కరోనా సమయంలో కూడా ఆదర్శవంతమైన సేవలందించిన వలంటీర్ల జోలికి పవన్‌కళ్యాణ్, పచ్చపార్టీతో పాటు ఎవరూ వచ్చిన ఊరుకోం, యాదవ సంఘం సహకారం, మద్దతు విధి నిర్వహణలో వలంటీర్లకు అండగా ఉంటుంది. వలంటీర్లను కించపరిచినా అవమానపరిచినా సహించబోమన్నారు.

– గొరిపర్తి రంగారావు, యాదవ సంఘం నాయకుడు

పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక సేవలు

ఏలూరు(మెట్రో): జిల్లా వ్యాప్తంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పారిశ్రామికవేత్తలకు బ్యాంక్ ఆఫ్ బరోడా ఆధ్వర్యంలో ప్రత్యేక సేవలు అందిస్తున్నట్టు బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ మేనేజర్ బి.విల్సన్ పాల్ తెలిపారు. స్థానిక బ్యాంక్ ఆఫ్ బరోడా జిల్లా కార్యాలయంలో 116వ వ్యవస్థాపక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ఖాతాదారుల సేవలు అందించేందుకు బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ఖాతాదారులకు సేవలు అందించడంలో తమ బ్యాంకు ముందువరుసలో ఉందని చెప్పారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి వారి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. త్వరితగతిన ప్రోసెసింగ్, ఫార్వడ్ చేస్తూ ఖాతాదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అనంతరం ప్రేమాలయం వృద్ధాశ్రమంలో నిత్యావసరాలు పంపిణీ చేశారు.

పారదర్శకంగా తప్పుల సవరణ

ఉంగుటూరు: ఓటర్ల జాబితాలోని తప్పిదాలను సవరించే కార్యక్రమం పారదర్శకంగా నిర్వహిస్తామని దానికి రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని ఉంగుటూరు తహసీల్దార్ వెంకటరమణ కోరారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయ సమావేశపు హాలులో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ రాజకీయ పార్టీల నుంచి ఒక ఏజెంట్‌ను నియమించి బీఎల్ఓతో పాటుగా ఓటరు ఇంటికి పంపాలని కోరారు. బీఎల్ఓ ప్రతీ ఇంటికి వెళ్తారని రోజుకు 50 మంది ఓటర్లను కలుసుకుంటరాని తహసీల్దార్ వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్లు ఇందిరాగాంధీ (భీమడోలు), సాయిరాజు(నిడమర్రు), పి.లక్ష్మి(గణపవరం), ఎంపిడీఓ ఆంజనేయులు(ఉంగుటూరు), ఈఓపీఆర్డీ షంషుద్దీన్, ఎన్నికల సీనియర్ సహాయకడు సాయి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తాపీ మేస్త్రి అదృశ్యంపై కేసు నమోదు

పెదపాడు: తాపీ మేస్త్రీ అదృశ్యంపై పెదపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. పెదపాడు మండలంలోని ఏపూరు గ్రామంలో తిమ్మనవీడుకు చెందిన అల్లు రాంబాబు(40) తాపీ పని చేస్తూ జీవనం సాగిస్తుంటాడు. ఈనెల 9న ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి ఇంతవరకు ఆచూకీ లేదని భార్య అల్లు సూర్య కుమారి పెదపాడు పోలీసులకు ఫిర్యాదు చేసింది. గతంలో కూడా ఈ విధంగా చెన్నై, హైదరాబాదు నగరాలకు ఇంట్లో చెప్పకుండా వెళ్లి వచ్చేసేవాడని, గతంలో4 సార్లు వెళ్లి రావడం జరిగిందని ఈసారి తిరిగి రాలేదని ఫిర్యాదులో పేర్కొంది. ఈ విషయంపై పెదపాడు ఎస్సై కృష్ణవల్లా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు



జీవామృతం తయారీని రైతులకు వివరిస్తున్న అధికారులు

భీమడోలు: వరిలో మేలైన యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందవచ్చునని వ్యవసాయ శాఖ భీమడోలు ఏడీఏ డాక్టర్ పి.ఉషారాజకుమారి అన్నారు. భీమడోలులో వైఎస్సార్ పొలంబడి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఈ పొలంబడి కార్యక్రమం పాల్గొని రైతులు సూచనలు, యాజమాన్య పద్ధతులను తెలుసుకున్నారు. ఏలూరు రైతు శిక్షణా కేంద్రం ఏడీఏ శ్రీదేవి, భీమడోలు ఏడీఏ పి.ఉషారాజకుమారిలు కలుపు యాజమాన్యం, జీవామృతం తయారీ, వరి సాగులో మెలకువలను రైతులకు వివరించారు. రైతుల అనుమానాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో ఏఓ ఎస్‌పీవీ ఉషారాణి, వీఏఏలు, వీహెచ్ఏలు పాల్గొన్నారు.

వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి



పెదవేగి మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న వీఆర్ఏలు

పెదవేగి : వీఆర్ఏలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గురువారం పెదవేగి మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వీఆర్ఏల ఏలూరు జిల్లా ట్రెజరర్ గంగాధర్‌రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టగానే వీఆర్ఏల డిమాండ్లను నెరవేర్చడం జరుగుతుందని హామీ ఇచ్చినప్పటికీ, మా డిమాండ్లను పరిష్కరించలేదన్నారు. వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని, కనీస వేతనాన్ని రూ 26,000 ఇవ్వాలని, నామినీగా పనిచేస్తున్న వారిని వీఆర్ఏలుగా గుర్తించాలని తదితర డిమాండ్లతో వీఆర్ఏలు నిరసన వ్యక్తం చేస్తున్నప్పటికీ ప్రభుత్వ నుంచి ఎటువంటి స్పందన లేదని ఆయన అన్నారు. వీఆర్ఏల రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఈ నెల 20, 21వ తేదీల్లో తాహసిల్దార్ కార్యాలయం వద్ద తమ నిరసనను తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు పి రామకృష్ణ, ఆర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రక్తహీనతతో ఆరోగ్య సమస్యలు



విద్యార్థులకు రక్తపరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

గణపవరం: రక్తహీనతతో అనేక ఆరోగ్యసమస్యలు వస్తాయని, తలనొప్పి, శ్వాస సంబంధిత వ్యాధులు, తీవ్ర అలసట వంటి సమస్యలవల్ల చదువులో వెనుకబడతారని కాశిపాడు హైస్కూలు హెచ్ఎం ఎఎస్‌బీఆర్ ప్రసాద్ అన్నారు. గురువారం రాష్ట్రీయ బాల స్వస్థ్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలల విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేసి, విద్యార్థుల బరువు, ఎత్తు కొలతలు తీసుకున్నారు. ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా హెచ్ఎం ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో రక్తహీనత సమస్యలేకుండా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. మండల నోడల్ పర్సన్ నామాల రాజు మాట్లాడుతూ ఐరన్ లోపం వల్ల రక్తహీనత ఏర్పడి ఆరోగ్య సమస్యలు వస్తాయని, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని ఆయన సూచించారు. హిమోగ్లోబిన్ పరీక్షలను మూడు భాగాలుగా విభజించి హిమోగ్లోబిన్ 7శాతం కన్నా తక్కువ ఉన్న వారికి ఆహార అలవాట్లు, ఐరన్‌మాత్రలు తీసుకోవడంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతామన్నారు. ప్రతీ గురువారం ఐరన్ మాత్రలు, ప్రతీ ఆరునెలలకు ఆల్‌బెండాజోల్ మాత్రలు విద్యార్థులకు ఇస్తున్నట్లు తెలిపారు.

ఓటర్ల జాబితాపై సమీక్ష



రాజకీయ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న తహసీల్దార్ నాంచారయ్య

దెందులూరు: ప్రత్యేక ఓటరు సవరణలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఓటర్ల జాబితాను పరిశీలించాలని దెందులూరు తహసీల్దార్ ఎన్‌వీ నాంచారయ్య అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో దెందులూరు నియోజకవర్గ అన్ని రాజకీయ పార్టీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు శాంతియుత వాతావరణంలో అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని సూచించారు. ఓటర్ల లిస్టు కాపీలు తమకు ఇవ్వాలని తహసీల్దార్ నాంచారయ్యను పార్టీ నాయకులను కోరారు. ఈ సమీక్షా సమావేశంలో దెందులూరు మండల ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ శేఖర్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి జానంపేట బాబు, జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్‌బాబు, టీడీపీ దెందులూరు మండల అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్, ఇప్పిలి వెంకటేశ్వరరావు, కమ్యూనిస్టు నాయకులు బలగం అప్పారావు, కే. శ్రీనివాసరావు, జనసేన పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు పలు గ్రామాల్లో జగనన్న సురక్ష

ఉంగుటూరు: ఉంగుటూరు గ్రామంలో శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు సుర క్షసభ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వెంకటరమణ తెలిపారు. పంచయతీ కమ్యూనిటీ హాలులో జరిగే కార్యక్రమంలో 635 మందికి 11 రకాల సర్టిఫికెట్లు అందిస్తామని తెలిపారు. స్థానిక నిక ఎమ్మెల్యే పుప్పాలవాసుబాబు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని ఆయన తెలిపారు. అలాగే ఎ.గోకవరంలో కూడా శుక్రవారం సురక్ష సభనిర్వహిస్తున్నట్లు ఈయన తెలిపారు.

పెదవేగి :నేడు మండలంలోని రెండు గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పెదవేగి తహసీల్దార్ ఎస్ నాగరాజు చెప్పారు. పెదవేగి మండలం కూచింపూడి, భోగాపురం గ్రామాల్లో తహసీల్దార్ బృందం, ఎంపీడీఓ రెండు బృందాలుగా 11 రకాల ధ్రువపత్రాలకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి, అర్హులకు ధ్రువపత్రాలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.

నేటి నుంచి ఓటర్ల గుర్తింపు కార్యక్రమం

ఏలూరు రూరల్: ఈ నెల 21 నుంచి ఆగష్టు 21 వరకు ఓటర్లు గుర్తింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఏలూరు నియోజకవర్గం ఎలక్ట్రోల్ అధికారి, జెడ్పీ సీఈఓ టి.రవికుమార్ అన్నారు. గురువారం సాయంత్రం 4 గంటలకు ఏలూరు సీఈఓ అధ్యక్షతన మునిసిపల్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎస్ఎస్ఆర్ 2024లో భాగంగా బూత్ లెవెల్ అధికారులు పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్ల గుర్తింపు కార్యక్రమం నిర్వహిస్తారని చెప్పారు. బీఎల్ఓ ఇంటింటికీ తిరిగి ఓటరు వివరాలు సేకరించి మొబైల్ యాప్‌లో నమోదు చేస్తారని వివరించారు. రాజకీయ నాయకులు, ఓటర్లు బీఎల్ఓలకు సహకరించాలని కోరారు.

దాళ్వా సాగులో రైతులు నిమగ్నం



దుక్కులు దున్నుతున్న దృశ్యం

పెదవేగి : నియోజకవర్గ వ్యాప్తంగా దాళ్వా పనులు చురుగ్గా సాగుతున్నాయి. దెందులూరు నియోజకవర్గంలో ఇప్పటికే 70 శాతం వరకు వరినాట్లు పూర్తి అయినట్లు వ్యవసాయాధికారులు తెలిపారు. దెందులూరు నియోజకవర్గ వ్యాప్తంగా పెదవేగి పరిధిలో ఈ ఏడాది 3వేల105 హెక్టార్‌లో వరి సాగు చేస్తుంటే, దెందులూరు మండలంలో 7500 హెక్టార్‌లు సాగవుతుండగా, పెదపాడు మండలంలో 7వేల హెక్టార్, ఏలూరు రూరల్ 3500 హెక్టార్‌లు రైతులు సాగు చేస్తున్నారు. 1061, 1001, బిపిటి 5104. పిఎల్ఎ 1100, ఎంటీయు, 7029, ఎంటీయు 1010, రకాలను సాగుకు వినియోగిస్తున్నారు. జగన్ ప్రభుత్వం వ్యవసాయానికి పెద్ద పీటవేస్తోంది. రూరల్ మండలాల్లో కృష్ణా కాలువ, గోదావరి కాలువలపై ఈ ఆయకట్టు ప్రాంతంపై ఆధారపడి ఉండగా, కొంత మేర బోర్లపై ఆధారపడి ఉంది. ఇదిలా ఉంటే మెట్ట ప్రాంతమైన పెదవేగి మండలం దాదాపు బోర్లపైనే ఆధారపడి సాగు జరుగుతుంది. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో జలాశయాలు నిండుకున్నాయి. డెల్టాకు సాగునీరందే అవకాశం ఉంది. నియోజకరవ్గంలో నీరు లేక రైతులు ఇబ్బంది పడే పరిస్థితి ఇకపై ఉండదని అధికారులు చెబుతున్నారు. దమ్ముల్లో రైతులు భాస్వరం, కాంప్లెక్స్ ఎరువులను సరిపడే మోతాదులో వేసుకుంటే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు.

అండర్ పాస్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలి



దెందులూరు- అలుగులగూడెం అండర్ పాస్ వద్ద కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న దృశ్యం

దెందులూరు: వేలాది మంది ప్రయాణీకుల అవసరాలను తుంగలో తొక్కి ఇంత నిర్లక్ష్యం వహిస్తారా అంటూ రైల్వే కాంట్రాక్టర్ శ్రీనివాసరావుపై రైల్వే జోనల్ యూజర్ కన్సల్టెన్సీ కౌన్సిల్ బోర్డు మెంబర్ గుమ్మడి వెంకట చైతన్య కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. దెందులూరు అలుగులగూడెం రైల్వే ట్రాక్ వద్ద అండర్ పాస్ నిర్మాణ పనులను చైతన్యకృష్ణ పరిశీలించారు. వేలాది మంది ప్రయాణీకులు ఇంత నరకం అనుభవిస్తుంటే నిమ్మకునీరెత్తినట్లు ఇలా వ్యవహరించడంపై కాంట్రాక్టర్‌ను నిలదీశారు. ఈలోపు దెందులూరు, అలుగులగూడెం, తదితర గ్రామాలకు చెందిన రైతులు, ప్రయాణీకులు అక్కడకు చేరుకుని కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై రైల్వే కాంట్రాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ తన తప్పేమి లేదని అధికారులు నిధులు మంజూరులో ఆలస్యం చేయడం వల్ల ఇలా జరిగిందన్నారు. దీనిపై రైల్వే విజయవాడ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

వృద్ధురాలు అదృశ్యం

ద్వారకాతిరుమల: మండలంలోని గొల్లగూడెంకు చెందిన ఒక వృద్ధురాలు అదృశ్యంపై గురువారం కేసు నమోదు చేసినట్టు ఎస్సై టి.సుధీర్ తెలిపారు. గ్రామానికి చెందిన బొంతు కమల ఈనెల 19 నుంచి కనబడటం లేదు. దీంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, బంధువుల ఇళ్ల వద్ద వెదికినా ఫలితం దక్కలేదు. వృద్ధురాలి కుమారుడు బొంతు నరసింహరావు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

మండలానికి 13 వేల పుస్తకాలు సిద్ధం



కొవ్వలి ఉన్నత పాఠశాలలో పంపిణీకి సిద్ధం చేస్తున్న పుస్తకాలు

దెందులూరు: మండలంలో అన్ని పాఠశాలలకు సెకండ్ సెమిస్టర్ పాఠ్యపుస్తకాలు మంజూరయ్యాయని దెందులూరు ఎంఈఓ-2 రంగనాయకమ్మ తెలిపారు. గురువారం కొవ్వలి ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ పంపిణీ చేసిన 13 వేల పుస్తకాలను ఉపాధ్యాయుల సహకారంతో అన్ని పాఠశాలలకు పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు. పౌరసరఫరాల శాఖ వాహనాల ద్వారా 8 రోజులు పాటు పుస్తకాలను పాఠశాలలకు పంపించడం జరుగుతుందన్నారు. పాఠశాలలకు వాహనాల ద్వారా సరఫరా, పుస్తకాలు అందచేత, విద్యార్థులకు పంపిణీ కార్యక్రమాన్ని తాము పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. మండలంలో అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, పేరెంట్ కమిటీ సభ్యులు సిద్ధం కావాలని ఎంఈఓ-2 రంగనాయకమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వలి హెచ్ఎం ఎస్ఎస్ఎల్ఈజీవీ శర్మ ఉన్నారు.

పేకాట స్థావరంపై దాడి

ద్వారకాతిరుమల: దొరసానిపాడులో గురువారం సాయంత్రం ఒక పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. ముగ్గురు జూదరులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ. 4,400 నగదు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్టు ఎస్సై టి.సుధీర్ తెలిపారు.